# 0139

Total No. of Questions - **10**
Total No. of Printed Pages - **4**

**Regd. No.** | | | | | | | | | | |

## Part - III
# TELUGU, Paper - I
## (Modern Language)
# మాదిరి ప్రశ్నాపత్రం
(విద్యా సంవత్సరం 2021-22 మాత్రమే)

***Time :* 3 Hours** **_Max. Marks :_ 100**

**సూచన : ప్రశ్నపత్రం ప్రకారం వరుసక్రమంలో సమాధానాలు రాయాలి.**

**I.** (అ) ఈ క్రింది పద్యములలో **ఒకదానికి** సమగ్ర వ్యాఖ్య వ్రాయండి. 1 × 8 = 8

1. అమరవరేణ్యు పన్పయిన, నావల యెయ్యది యైన, నిప్డ ధ
   ర్మమహితుఁడైన ధర్మజుసమక్షమునం దెఱిఁగించి, యాతఁడే
   క్రమమున నెద్ది సెప్పె నది గౌకొని చేయుము; నీవు మత్ప్రియా
   ర్థము చనుదెమ్ము నావుడును దాని కొడంబడి చిత్రసేనుఁడున్.

2. ఎన్నఁడు నిట్టి సాహసము లింక నొనర్పకు మయ్య! దుర్జనుం
   డన్నన సాహసక్రియలందుఁ గడంగి నశించుఁ; గావునం
   గ్రన్నన తమ్ములన్ దొరలఁ గైకొని యిమ్మలఁ బొమ్ము వీటికిన్;
   సన్నుత? దీని కొండొకవిషాదముఁ బొందకుమీ మనంబునన్?

3. ఘనబాహాబలదుర్నివారమహిమన్ గంధర్వవీరుల్ సుయో
   ధనుఁ దత్కాంతలఁ దత్సహోదరుల బంధప్రాప్తులం జేసి కై
   కొని వేపోవుచు నున్న వా రదె; రిపుక్షోభంబు గావించి, నీ
   యనుజవ్రాతముఁ గావవే కరుణ నిండారంగ రాజోత్తమా!

(ఆ) ఈ క్రింది పద్యములలో **ఒకదానిని** పాదభంగం లేకుండా పూరించండి. 1 × 4 = 4

1. అగ్రజవాక్యముల్ ...................... నలంఘ్య మిత్తఱిన్.

2. బలియుండా ........................... వారుద్ధత క్రోధులై.

3. ప్రమథ గణాధినాథ ..................... బసవా బసవా వృషాధిపా.

**II.** ఈ క్రింది వానిలో **మూడింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయండి. 3 × 4 = 12

1. కరుణ సేయ నీకుం దగదే!

2. నన్ను బనిచిన వచ్చితి బార్థ! వినవె

3. ఏ దిక్కున త్యాగం ఏ దిక్కున రాగం దాక్కుని సెలవేస్తాయో.

4. బరువుగా బరువుగా నడుస్తున్నాడు బానిసీడు.

5. మథనపడే మేధావుల శిథిలాశలు చివురించే రసరాజ్యం లెబోరేటరి.

6. నీయనుజ వ్రాతము గావవే కరుణ నిండారంగ రాజోత్తమా !

7. అన్యులెందు నెవ్వరైనను భయమేమి మాకు?

8. దీని కొండకవిషాదము బందకుమీ మనంబునన్

**III.** ఈ క్రింది వానిలో **ఒకదానికి** 25 పంక్తులలో సమాధానం వ్రాయండి. 1 × 8 = 8

1. ఘోషయాత్ర వృత్తాంతాన్ని వివరించండి.

2. ఘోషయాత్ర పాఠం ద్వారా విద్యార్థిగా నీవు గ్రహించిన విషయాలను చర్చించండి.

3. పాల్కురికి సోమన భక్తి తత్పరతను తెలుపండి.

4. పాల్కురికి సోమన శివుని స్తుతించిన విధం తెలుపండి.

**IV.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 5-6 పంక్తులలో సంగ్రహ సమాధానము వ్రాయండి. 2×4=8

1. ఎఱ్ఱన కవితారీతులను వివరించండి.

2. దాశరథి పేర్కొన్న వైజ్ఞానిక అంశాలను తెలుపండి.

3. గంధర్వుల బారినుండి దుర్యోధనుని పాండవులు రక్షించిన విధానం తెలుపండి.

4. దాశరథి పరిచయాన్ని రాయండి.

5. చిత్రసేనుడికి, అర్జునుడికి మధ్య జరిగిన సంభాషణ వివరించండి.

**V.** క్రింది వానిలో **ఒకదానికి** 25 పంక్తులలో సమాధానము వ్రాయండి. 1 × 8 = 8

1. మన వూళ్లో కూడానా? కథలోని పాత్రలు వారి వృత్తులను తెలుపండి.
2. "సర్వాయిపాపడు సామాన్యులలో వీరుడు" – ఎట్లా అయ్యాడో తెలుపండి?
3. వెట్టిచాకిరి నుండి కడపురం ఏ విధంగా విముక్తిపొందిందో తెలుపండి.
4. కడపురంలోని నిమ్నకులస్థుల కడగండ్లను వివరించండి.

**VI.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 5–6 పంక్తులలో సంగ్రహ సమాధానము వ్రాయండి. 2×4=8

1. వీరగాథలు అంటే ఏమిటి ?
2. ప్రాచీన వీరగాథలను పేర్కొనండి.
3. సంగాలు అంటే ఏమిటి? అవి సాధించిన విజయాలు ఏమిటి?
4. పోతన – శ్రీనాథుల సాహిత్యసంభాషణ ఎలా ప్రారంభం అయ్యింది?
5. కపిలవాయి లింగమూర్తి రచనలు పేర్కొనండి.

**VII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానము వ్రాయండి. 2 × 6 = 12

1. కవిని నిర్వచించుము.
2. కావ్య హేతువులను పేర్కొనుము.
3. కావ్య ప్రయోజనాలు వ్రాయుము.
4. కావ్య నిర్వచనాలు వ్రాయుము.
5. కావ్య భేదాలను వివరింపుము.

**VIII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** 20 పంక్తులలో సమాధానము వ్రాయండి. 2 × 6 = 12

1. విమర్శ అనగానేమి?
2. విమర్శ భేదాలను వివరించండి.
3. విమర్శకుని లక్షణాలను తెలుపుము.
4. విమర్శ లక్షణాలను తెలుపుము.
5. విమర్శ ప్రయోజనాలను వివరింపుము.

**IX.** (అ) ఈ కింది వానిలో **ఒకదానికి** లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

1. వృత్త్యనుప్రాస
2. అంత్యానుప్రాస
3. ఉపమాలంకారం
4. స్వభావోక్తి అలంకారం

(ఆ) ఈ కింది ఉదాహరణ ఏ అలంకారమో గుర్తించి, లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

1. పాపసంహరుడు హరుడు

**X.** (అ) ఈ కింది వానిలో **ఒకదానికి** లక్ష్య, లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

1. ఉత్పలమాల
2. మత్తేభం
3. కందము
4. ఆటవెలది

(ఆ) ఈ కింది పద్యపాదమునకు గణ విభజన చేసి, యతిప్రాసలను గుర్తించి, ఏ పద్యపాదమో తెలుపుము. 1 × 5 = 5

1. మతిమంతుల్ మన కెంతయున్ హితులు సామం బెట్లు గావింప నే

---